రైతు భరోసాకు ధోకా

- రైతులను మరోసారి మోసం చేస్తున్న కాంగ్రెస్
- హామీని తుంగలో తొక్కారు
- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మంచాల, జనవరి 5 : తెలంగాణలోని 65లక్షల మంది రైతులకు రైతుబంధు ఎకరాకు రూ.15వేలు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు కమిటీల పేర్లతో కాలయాపన చేస్తూ రైతులను మరో సారి మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చీరాల రమేశ్ అన్నారు. ఆదివారం మంచాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రతి ఎకరానికి రూ.15వేల చొప్పున పంట పెట్టుబడి సహాయం అందజేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఆ హామీని అమలు చేయకుండా రూ.12వేలు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పట్టాదారు పాస్‌పుస్తకంతో పాటు కౌలు రైతులందరికీ కూడా ప్రతి ఎకరాకు రూ.15వేల చొప్పున ఇస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీని ప్రజా కోర్టులో నిలబెడుతామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏర్పుల చంద్రయ్య, కాట్రోత్ బహదూర్, బియ్యని జ్ఞానేశ్వర్, దండేటికార్ రవి, నర్సింగ్ వెంకటేశ్ గౌడ్, బొద్రమోని యాదయ్య, జంబుల కిషన్‌రెడ్డి, బద్రినాథ్ గుప్తా, మొగిలి వెంకటేశ్, జానాపాషా, నారి యాదయ్య, మావిళ్ల వెంకటేశ్ పాల్గొన్నారు.

ఇచ్చిన మాట తప్పడం సిగ్గుచేటు..

గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 5 : కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు పొంతనలేని హామీలిచ్చి పూర్తిగా మోసం చేశారని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ ఛైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాట తప్పడం సిగ్గుచేటన్నారు. ఆదివారం ఆయన నమస్తేతెలంగాణతో మాట్లాడుతూ.. మోసపోతే గోసపడతామని కేసీఆర్ చెప్పినా వినకపోతిమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాటలు మార్చి గారడి చేస్తున్న కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మేస్థితిలో లేరన్నారు. రైతుభరోసా అందించడంలో నిబంధనలు విధించడం సిగ్గుచేటని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

మొయినాబాద్, జనవరి 5: వారంతా పూర్వ విద్యార్థులు.. 26 ఏండ్ల తర్వాత ఒకే వేదిక మీద 35 మంది ఉపాధ్యాయులు.. 130 మంది పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. గురువులకు పాదాభివందం చేసి.. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ మున్సిపాలిటీలో ఉన్న శ్రీవిద్యా అరణ్య ఆవాస విద్యాలయం (శారదా ధామం) పాఠశాలలో 1999-2000 బ్యాచ్‌కి చెందిన 150 మంది పూర్వ విద్యార్థులు పదో తరగతి పూర్తి చేసి బయటకు వెళ్లారు. 25 ఏండ్ల తర్వాత వారు ఒకే వేదిక మీద కలుసుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకోవాలని రెండు నెలలుగా శ్రమించి అందరిని సమీకరించారు. ఆదివారం మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామ రెవెన్యూలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జరుపుకొన్నారు. విద్యా బుద్ధులు చెప్పిన గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు పూర్వ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యాలాల జైపాల్‌రెడ్డి, చింతకింది ప్రవీణ్‌రెడ్డి, పోలపల్లి శ్రీకాంత్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

సురంగల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సీఐ పవన్‌కుమార్‌రెడ్డి

మొయినాబాద్, జనవరి 5 : యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మొయినాబాద్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సురంగల్‌లో సీజన్-3లో భాగంగా గ్రామానికి చెందిన యువ నాయకుడు గుమ్మళ్ల సీతారాంరెడ్డి సురంగల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఆదివారం సీఐ ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. టోర్నమెంటులో 5 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడా రంగంలో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. గ్రామీణ యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీర దారుఢ్యానికి దోహదపడుతాయని పేర్కొన్నారు. టోర్నమెంట్‌ను నిర్వహించిన సీతారాంరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో క్రికెట్ టీం కెప్టెన్లు జగన్, వినోద్‌కుమార్, మహేశ్‌రెడ్డి, సందీప్‌కుమార్, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, ప్రభుయాదవ్, గౌతంరెడ్డి, రాజూయాదవ్, శ్రీధర్, మధుసూదన్‌గౌడ్, అనిల్‌కుమార్, సాయికిరణ్‌రెడ్డి, ఆదిల్, జ్ఞానేశ్వర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, విజయ్‌గౌడ్, అంజియాదవ్, కన్న, పవన్‌రెడ్డి, విజయ్, మల్లేశ్, అరవింద్‌రెడ్డి, బాల్‌రాజ్, జ్ఞానేశ్వర్ రయాదవ్, మల్లేశ్‌గౌడ్, సురేశ్, శ్రీకాంత్, సోయల్, సతీశ్, జనార్దన్, గోపి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్‌లో టోర్నీ

రాయపోల్ ప్రీమియంలీగ్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న కరుణాకర్

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 5 : యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కరుణాకర్ అన్నారు. మండల పరిధిలోని రాయపోల్‌లో ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా రాయపోల్ ప్రీమియం లీగ్-4ను ప్రారంభించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అచ్చన శ్రీశైలం, తెలంగాణ సేవాదల్ ఉపాధ్యక్షుడు మంకాల దాసు, గ్రామస్తులు ప్రభాకర్‌రెడ్డి, గోదల శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహాగౌడ్, నర్సింహ, మణికంఠ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి నిరంతర కృషి

ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం మండల సభ్యులు

షాబాద్, జనవరి 5: ఆర్యవైశ్యుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు దండు రాహుల్‌గుప్తా అన్నారు. ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా యువజన సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఆదివారం నగరంలోని సామ సరస్వతి గార్డెన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా దండు రాహుల్‌గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నరాల పూర్ణచందర్‌గుప్తా, చొక్కంపేట్ రాకేశ్‌గుప్తా, యాచం నవీన్‌గుప్తా, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా వెంకటరమణ, లక్ష్మీనర్సింహులు, గడ్డం రమేశ్‌గుప్తా తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఆర్యవైశ్య సంఘం షాబాద్ మండల సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు రాహుల్‌గుప్తా మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఆర్యవైశ్యులను చైతన్య పరుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘం మండల నాయకులు పాపిశెట్టి సాయిరాంగుప్తా, దండు కృష్ణగుప్తా, యాచం బస్వరాజ్‌గుప్తా, గడ్డం కిశోర్‌గుప్తా, మదన్‌గుప్తా, శ్రీనివాస్‌గుప్తా, వెంకటేశ్‌గుప్తా, రాఘవేందర్‌గుప్తా, రామ్మోహన్‌గుప్తా, నర్సింహులుగుప్తా తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ ఇస్తెమా

మత పెద్దలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్, జనవరి 5 : శంకర్‌పల్లిలో ఇస్తెమా గాహ్ కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. కార్యక్రమంలో ముస్లింలు భారీ సంఖ్యలో హాజరై ప్రార్థనలు చేశారు. ఆదివారం ఎమ్మెల్యే కాలె యాదయ్య ఇస్తెమా ముగింపు కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లపై ముస్లిం మతపెద్దలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, వసతులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలందించిన అధికార యంత్రాంగాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యే వెంట ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, నాయకులు పడాల ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ సురేందర్, వైద్యాధికారులు, పోలీసులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ల గ్రామంలో ఆదివారం మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. - చేవెళ్ల రూరల్, జనవరి 5

మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

మాట్లాడుతున్న సీపీఎం పార్టీ ఏరియా కన్వీనర్ శివశంకర్

ఆమనగల్లు, జనవరి 5: మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని సీపీఎం ఏరియా కన్వీనర్ శివశంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు రెండో రోజు మున్సిపల్ కార్మాలయం ఎదుట పుర కార్మికులతో కలిసి సీపీఎం, సీఐటీయూ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌డ్ పే తదితర పద్ధతుల్లో పని చేస్తున్న మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులకు రెండో పీఆర్సీలో కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 6న కలెక్టరేట్ ముట్టడికి కార్మికులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య, మున్సిపల్ కార్మికులు హంసమ్మ, రవి,గోపి, విజయ్, జంగమ్మ, సుధాకార్, అంజయ్య తదితరులు ఉన్నారు.

వీరశైవ లింగాయత్‌లకు ప్రాధాన్యం కల్పించాలి

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వీరశైవ లింగాయత్-లింగ బలిజ సంఘం నాయకులు

కడ్తాల్, జనవరి 5 : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వీరశైవ లింగాయత్-లింగ బలిజలకు అన్ని రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సంఘం మండలాధ్యక్షుడు సర్వేశ్వర్ అన్నారు. ఆదివారం కడ్తాల్‌లో వీరశైవ లింగాయత్-లింగ బలిజ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుడికి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పంచాయతీతో పాటు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అన్ని పార్టీలు వీరశైవ లింగాయత్‌లకు టికెట్లు కేటాయించాలని తెలిపారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సంఘం సీనియర్ నాయకుడు శరణుబసప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు వీరశైవ లింగాయత్-లింగ బలిజ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, రాజూశర్మ, మల్లికార్జున్, బుచ్చప్ప, ఈశ్వరప్ప, మల్లేశ్, సంతోశ్, నాగభూషణం, నీలకంఠం, రాజు, మహేశ్, నాగప్ప, మల్లప్ప, రఘు, గౌరీశంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కుంట్లూరులో ముగిసిన క్రికెట్ పోటీలు

రూ.లక్ష నగదు బహుమతి అందుకున్న విజేత జట్టు

పెద్దఅంబర్‌పేట, జనవరి 5: మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులో జరుగుతున్న కుంట్లూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ఆదివారం ముగిసింది. విజేతగా నిలిచిన కేఎస్ జట్టుకు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణా విజయ్‌శేఖర్‌రెడ్డి రూ.లక్ష నగదు బహుమతి అందజేశారు. రన్నర్ జట్టుకు బద్ధం హరీశ్‌రెడ్డి రూ.50 వేలు నగదు బహుమతి అందజేశారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. నాయకులు జోర్క రాము ముదిరాజ్, నిర్వాహకులు తదితులు పాల్గొన్నారు.

బోడకొండలో సహకార బ్యాంకు ఏర్పాటు చేయాలి

మంచాల, జనవరి 5 : మండల పరిధిలోని బోడకొండలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకును ఏర్పాటు చేయాలని ఆదివారం లోయపల్లి, ఆంబోత్‌తండా, సత్యంతండా, కొర్రవాని తండా, ఎల్లమ్మతండా, చీదేడు, దాద్‌పల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండమోని జయమ్మ, నాయకులు శ్రీనివాస్ నాయక్, వేణుగోపాల్ రావు, రమాకాంత్‌రెడ్డి, రాందాస్, కొర్ర పాండు, శ్రీధర్ నాయక్, జంగయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మహేందర్, గుండమోని మల్లేశ్, బాల్‌దాస్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

ఆమనగల్లు, జనవరి 5 : మున్సిపాలిటీలోని విద్యానగర్ కాలనీలో కనీస వసతులు కల్పించాలని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాషా ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాలనీ వాసులు కలిసి వినతిపత్రం అందజేశారు. కరెంట్ లోవోల్టేజీ సమస్య, మంచి నీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు, అంతర్గత మురుగు కాల్వల నిర్మాణం, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు పాషా తెలిపారు. అలాగే మున్సిపాలిటీలో చిరు వ్యాపారుల కోసం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు ఆధ్వర్యంలో చిరు వ్యాపారులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

దశల వారీగా అభివృద్ధి పనులు

బడంగ్‌పేట, జనవరి 5 : దశల వారీగా అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తామని మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18, 25 డివిజన్ల పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్లు మనోహర్, లలిత తదితరులతో కలిసి ప్రారంభించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయించాలని ఆమె అధికారులకు సూచించారు. శంకుస్థాపనలు చేసిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. అభివృద్ధి పనులు చేస్తున్న క్రమంలో అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌సుదర్శన్ రెడ్డి, డీఈ జ్యోతి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న పగడాల యాదయ్య

యాచారం, జనవరి 5 : ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మాల్‌లో ఏర్పాటు చేసిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన రేవంత్ సర్కార్ ఏడాది దాటినా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఏడాది కాలంలో మహిళలకు ఉచిత బస్సు తప్ప రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి చేసిందేమిలేదన్నారు. రేవంత్ మాటలు కోటలు దాటినా సంక్షేమం మాత్రం పేదల గడప దాటలేదని మండిపడ్డారు. రాష్ట్రంలోని పేదలకు ఇండ్ల స్థలాలు చూపించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్లు విడుదల చేయాలన్నారు. రెండు లక్షల రుణమాఫీని పూర్తి స్థాయిలో చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దు చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి సీఎం కాగానే ఆ మాటను మరిచిపోయారని విరుచుకుపడ్డారు. వెంటనే ఫార్మాసిటీని రద్దు చేసి రైతుల భూములను రైతులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో మతోన్మాద బీజేపీ శక్తులను నివారించేందుకు లౌకిక శక్తులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ నెల 25, 26 తేదీల్లో సంగారెడ్డిలో జరుగనున్న సీపీఎం 4వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల అధ్యక్షుడు ఆలంపల్లి నరసింహ, నాయకులు అంజయ్య, బ్రహ్మయ్య, చందూనాయక్, వెంకటయ్య, వినోద్‌కుమార్, తావూనాయక్, లాజర్, జంగయ్య, కంబాలప ల్లి విప్లవకుమార్, బాలరాజు, పద్మ, మౌనిక, జాహంగీర్ పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి

బీసీసేన గ్రామ కమిటీని ఏర్పాటు చేస్తున్న జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ

షాబాద్, జనవరి 5: పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దామర్లపల్లిలో బీసీ సేన సమావేశం నిర్వహించారు. అనంతరం బీసీ సేన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మచ్చేందర్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణచారి, నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు, కార్యదర్శులుగా రాఘవేందర్, ఎండీ తాజ్, సలహాదారుడిగా సురేశ్, కార్యవర్గసభ్యులుగా వినోద్‌గౌడ్, రాజ్‌కుమార్, నందుచారి, శివలింగం, నరేందర్, శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బీసీ సేన నాయకులు దయాకర్‌చారి, చందు, మహేందర్, నారాయణ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



హరిత పరివారం-ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సీజీఆర్ సభ్యులు

కడ్తాల్, జనవరి 5 : పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ వ్యవస్థాపకులు కోర్పోలు లీలమ్మ, లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అన్నాస్‌పల్లిలో ఉన్న ఎర్త్ సెంటర్‌లో హరిత పరివారం-ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 15 ఏండ్లుగా సీజీఆర్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా లీలమ్మ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. అనంతరం సీజీఆర్ సభ్యులు ముగ్గుల పోటీలు, బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. మంటలు వేసి, పతంగుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి, లక్ష్మారెడ్డి, దిలీప్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శివప్రసాద్‌రావు, తులసీరావు, ఇంద్రసేనారెడ్డి, వెంకట్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, సీజీఆర్ ప్రతినిధులు ఉమామహేశ్వర్‌రెడ్డి, అన్నమయ్య, అనుదీప్, కోటి, నగేశ్, లక్ష్మీప్రసన్న, హరిత పాల్గొన్నారు.

చిత్తాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ నాగరాజు గౌడ్

మంచాల, జనవరి 5 : మండల పరిధిలోని చిత్తాపూర్‌లో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు బొడ్డు నాగరాజు గౌడ్ ప్రారంభించారు. శిబిరంలో నగరానికి చెందిన డాక్టర్ ఎంఎస్ రెడ్డి, డాక్టర్ భగవాన్ 70మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెద్ది రాజు, చంద్రయ్య, చంద్ర శేఖర్, యాదయ్య, రాములు, నర్సింహ, అశ్వల బాల్‌రాజ్, బీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

ఆమనగల్లు, జనవరి 5 : బీఆర్ఎస్ హయాంలోనే ఆమనగల్లు మున్సిపాలిటీ, మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టారని ఆ పార్టీ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు నే నావత్ పత్యానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర మొత్తం అభివృద్ధిలో ముందుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలు చేసిన అభివృద్ధి ఏమి లేదని ఆయన దుయ్యబట్టారు. రానున్న స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

నేడు మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారం

షాబాద్, జనవరి 5: మండల పరిధిలోని సర్దార్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఉదయం 11గంటలకు సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీలో నూతన చైర్మన్‌గా పీసరి సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా జంగయ్యతో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు హాజరు కానున్నారు. అనంతరం ఎట్ల ఎర్రవల్లి ఈసీ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన, సీసీ రోడ్లు, బీసీ భవనం ప్రారంభోత్సవం, తిమ్మారెడ్డిగూడ ఈసీ వాగుపై నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించనున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాచారం, జనవరి 5 : మండల పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆ శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా మేడిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో నానక్‌నగర్ ఫ